మూడోసారి ఆశీర్వదించండి


తిమ్మాజిపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తెలకపల్లి/తాడూరు: మూడోసారి ఎమ్మెల్యేగా మర్రిజనార్దన్‌రెడ్డిని ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుధవారం తిమ్మాజిపేట మండలంతోపాటు తెలకపల్లి, తాడూరు మండలాల్లో ఎమ్మెల్యేకు మద్దతుగా నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే సొంత ఖర్చులతో చేస్తున్న సేవ కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్‌తో ఒరిగిందేమీలేదన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతులకు 24 గంటల కరెంట్, రైతు బీమా, రైతుబంధు, కల్యాణలక్ష్మి పథకాలు అర్హులందరకి పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి కేఎల్‌ఐ ద్వారా సాగునీరు ఇచ్చారని పేర్కొన్నారు. సొంత ఖర్చులతో సామూహిక వివాహాలు, యువతకు ఉచిత లైసెన్స్, రూ.5లకే భోజనం అందిస్తున్నారని కొనియాడారు.


అప్పాజిపల్లిలో గజమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

మరింత అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంజేఆర్ ట్రస్టు ద్వారా మండల కేంద్రమైన తాడూరు, సిర్సవాడ గ్రామాల్లో రూ.కోట్ల నిధులు వెచ్చించి అధునాతనంగా పాఠశాల భవనాలు నిర్మించారని ప్రజలకు వివరించారు. ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర వహించిన బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని మండల అధ్యక్షుడు యార రమేష్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. పదేళ్ళుగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో ప్రసాద్, మశన్న, పర్వతాలు, శ్రీనివాసులు, భరత్, శంకర్ పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వ్యాక్సినేషన్ వివరాలను వైద్యసిబ్బంది ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవినాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దముద్దునూరు పీహెచ్‌సీ ఆకస్మికంగా తనిఖీ చేసి వాక్సినేషన్ రికార్డులను ఐ.ఎల్.ఆర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వందశాతం పూర్తిచేయాలని, డ్యూడేట్ ప్రకారం వ్యాక్సినేషన్ లబ్ధిదారులకు ముందుగానే సమాచారం అందించాలన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో వ్యాక్సినేషన్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా ముందంజలో ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యుడు నారాయణ స్వామి, ఎంపీహెచ్ఓ విద్యాసాగర్, వాక్సినేషన్ స్టోర్ మేనేజర్ కుమార్, కేశవులు, సురేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

తెలకపల్లి: మండలంలోని కమ్మరెడ్డిపల్లి గ్రామ సమీపంలో బుధవారం ఓ మహిళ రోడ్డు ప్రమాదంలో గాయపడింది. కమ్మరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీబీ ఆటోలో కమ్మరెడ్డిపల్లికి వెళ్తుండగా మార్గమధ్యలో ఆటో నుంచి ప్రమాదవశాత్తు జారి కింద పడింది. ఈ ప్రమాదంలో మహిళ తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి బాధితురాలిని తరలించారు.

గ్యారంటీ పథకాలపై అవగాహన


రఘుపతిపేటలో ప్రచారం నిర్వహిస్తున్న కసిరెడ్డి మాధవిరెడ్డి

కల్వకుర్తిరూరల్: కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా బుధవారం ఆయన సతీమణి మాధవిరెడ్డి రఘుపతిపేట, రామగిరి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరిస్తూ ముందుకు సాగారు. గ్రామస్తులకు ఆరు గ్యారంటీ పథకాలపై అవగాహ కల్పించారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. నియోజవర్గ అభివృద్ధి కసిరెడ్డి రూపొందించిన ప్రణాళికను ఓటర్లకు వివరించారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా ఆదరించాలని అభ్యర్థించారు. ఎల్లప్పుడు ప్రజల్లో ఉండే ప్రజల మనిషి కసిరెడ్డి నారాయణరెడ్డి అని పేర్కొన్నారు. అనంతరం రామగిరి దేవాలయంలో ఆమె పూజలు నిర్వహించారు. అదేవిధంగా తాంద్ర, తోటపల్లి, వేపూరు తదితర గ్రామాల్లో కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్‌రెడ్డి ప్రచారం చేశారు. తాంద్రలో ఇస్త్రీ చేస్తూ ఓటర్లను ఆకట్టుకున్నారు. రఘుపతిపేట సర్పంచ్ రేణుక, లక్ష్మి, కార్యకర్తలు ఉన్నారు.


తాంద్రలో ప్రచారం చేస్తున్న ఆశాదీప్‌రెడ్డి

ప్రతిపక్షాలకు గుణపాఠం తప్పదు

వీపనగండ్ల: బీఆర్‌ఎస్ చేస్తున్న అభివృద్ధిపై అనవసర రాద్ధాంతం చేస్తున్న ప్రతిపక్షాలకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. గతంలో ఎనో ఏళ్లుగా అధికారాన్ని వెలగబెట్టిన నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేశారని మండిపడ్డారు. బుధవారం గోవర్ధనగిరి, గోపల్‌దిన్నె తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్ రావు, మల్లయ్యయాదవ్, ధారాసింగ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: కొల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మరోమారు ఎమ్మెల్యేగా బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వలస జిల్లా పాలమూరులో ప్రతి ఎకరాకు సాగునీరందించిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకి దక్కిందన్నారు. కార్యక్రమంలో నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ రాజేందర్‌గౌడ్, వెంకటయ్య, ప్రేమ్ రాజారావు, మశన్న, బాలస్వామి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి

బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం పెద్దకొత్తపల్లి, ఆదిరాల, ముష్టిపల్లి గ్రామాల్లో ఆయన సతీమణి విజయమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా యాపట్ల, పెద్దకార్పాముల, ముష్టిపల్లి, మరికల్ గ్రామాల్లో ముస్లిం నాయకులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని ఆదరించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గణేష్‌రావు, వెంకటయ్య, నాగరాజు, నర్సింహ, యూసుఫ్, సలీం, ఖాజ పాల్గొన్నారు.

కోడేరు: మండలంలోని కొండ్రావుపల్లిలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సోదరి ఉమాదేవి ఈ ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రుక్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


గోవర్ధనగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్: బీఆర్‌ఎస్ పార్టీతోనే కొల్లాపూర్ అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి తల్లి బిచ్చమ్మ అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో జెడ్పీటీసీ చిట్టెమ్మ, రాజేష్ ఎమ్మెల్యేగా మరోమారు హర్షవర్ధన్‌రెడ్డికి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సురేందర్‌గౌడ్, రాజేష్, శేషు, మతీన్, ముబీన్, రఫియొద్దీన్, ఎస్‌కే ఖాజా, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


కొల్లాపూర్‌లో ప్రచారంలో చేస్తున్న బీరం బిచ్చమ్మ

బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండి


మన్ననూరులో మాట్లాడుతున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ మాదిగ

మన్ననూర్: బీజేపీకి ఒక్కఅవకాశం ఇవ్వాలని బీజేపీ అచ్చంపేట అసెంబ్లీ అభ్యర్థి సతీష్ మాదిగ అన్నారు. మన్ననూరుపాటు, ప్రశాంతి నగర్ లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉప్పునుంతల మండలంలోని కొరటికల్, ఫిరటాన్‌పల్లి, రాయిచెడ్ గ్రామాల్లో బుధవారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ మాదిగకు మద్దతుగా ఆ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. బీజేపీ జిల్లా కార్యదర్శి కుందేళ్ల సైదులుయాదవ్, రమేష్, బ్రహ్మచారి, సురేందర్‌రెడ్డి, ఎల్లయ్యయాదవ్, వెంకటేష్ యాదవ్, అంజి, నిరంజన్, జగదీష్‌యాదవ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సారా, మద్యం పట్టివేత

సాక్షి, నెట్‌వర్క్: ఉప్పునుంతల గుట్టమీది తండా స్టేజీ వద్ద ఎనిమిది లీటర్ల సారా, కోడేరు మండలం జనుంపల్లి, తీగలపల్లిలో 336 ఐబీ క్వాటర్ల బాటిళ్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఊర్కొండ మండల కేంద్రంలో 5 కాటన్ల బీర్లు, రెండు కాటన్ల విస్కీ బాటిళ్ల పోలీసుల తనిఖీలో పట్టుబడ్డాయి.

ఖర్చుల రికార్డు పరిశీలన

అచ్చంపేట: అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పర్యవేక్షణ అధికారి బీరారాం చౌదరి అన్నారు. బుధవారం అచ్చంపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులను పరిశీలించారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

కోడేరు: జోగులాంబ జిల్లా ఇటిక్యాల మండలం కొండేరు గ్రామానికి చెందిన మద్దిలేటి(40) గ్రామం నుంచి పెద్దకొత్తపల్లికి సొంత పనుల కోసం ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. పనులు ముగించుకొని తిరిగి కోడేరు మీదుగా వెళ్తుండగా ఎత్తం గట్టు వద్ద బైక్ అదుపు తప్పి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా


రాజేష్‌రెడ్డితో సెల్ఫీ దిగుతున్న యువకుడు


తెలకపల్లి జంగమోనిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి సతీమణి సరితారెడ్డి

బిజినేపల్లి/తెలకపల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. బుధవారం తిమ్మాజీపేట మండలంలోని పోతిరెడ్డిపల్లి, వెంకాయపల్లి గ్రామాల్లో ఆయన గడప గడపకు ప్రచారం చేశారు. తెలకపల్లి మండలంలోని జంగమోనిపల్లిలో రాజేష్‌రెడ్డి సతీమణి కూచుకుళ్ల సరితారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టుపెట్టి చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్‌సిలిండర్ ఇస్తుందని వివరించారు. ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం చేకూరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు సుమిత్ర, రోహిణి, నాయకులు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా


నియోజకవర్గ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు


కొల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎల్లేని భారతి

కొల్లాపూర్/కోడేరు/పెద్దకొత్తపల్లి/పాన్‌గల్: సమస్యల పరిష్కారానికి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని కొల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. బుధవారం ఆయన నియోజకవర్గ అభివృద్ధిపై ఎన్నికల మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. అనంతరం ఎల్లేని మాట్లాడుతూ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీఆర్‌ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి హామీలు నమ్మి మోసపోవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే కొల్లాపూర్‌కు రైల్వేలైన్, పారిశ్రామిక జోన్, జోగులాంబ గద్వాల జిల్లా నుంచి కొల్లాపూర్ మీదుగా దేవరకొండ వరకు నేషనల్ హైవే, పర్యాటక అభివృద్ధి, గ్రామాలు, తండాలకు రహదారుల నిర్మాణం, శ్రీశైలం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తానన్నారు. పాన్‌గల్‌లో మాందాపూర్ గ్రామానికి చెందిన పలువురు ఎల్లేని సమక్షంలో బీజేపీలో చేరారు. ఎన్నికల ఇన్‌చార్జ్ నరేష్, బీజేపీ నాయకులు చిన్నమల్లయ్య, శ్రీనివాస్‌యాదవ్, రామన్‌గౌడ్, భరత్‌చంద్ర, పరశురామ్, సింగోటం రామన్న, పుల్లయ్య, రఘు, తదితరులున్నారు.

ఎల్లేని సతీమణి ప్రచారం

కొల్లాపూర్ పట్టణంతో పాటు కోడేరు మండలంలోని కొండ్రావుపల్లి, పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాములలో బీజేపీ అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు సతీమణి భారతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ మేనిఫెస్టో పత్రాలను ఆమె ఓటర్లకు పంచారు.

ఆలోచించి ఓటు వేయాలి

కందనూలు: ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గానికి ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. ఎనిదేళ్లుగా ఎమ్మెల్సీగా ఉండి సమస్యలు పట్టించుకోలేదన్నారు. రేవంత్‌రెడ్డికి నాగర్‌కర్నూల్‌పై కనీస అవగాహన లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్థం రవి, బాలగౌడ్, తిమ్మాజీపేట పాండు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

25న బియ్యం వేలం

కల్వకుర్తిరూరల్: మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలో కరోనా కాలంలో మిగిలిన సన్నబియ్యాన్ని ఈ నెల 25న వేలం వేస్తున్నట్లు ఎంఈఓ బాసూనాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్: 9492955584 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

కేసీఆర్ సర్కార్ ఉండేది పది రోజులే..

కందనూలు/అచ్చంపేట రూరల్/బిజినేపల్లి/తెలకపల్లి: కేసీఆర్ సర్కార్ ఉండేది పది రోజులేనని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ తీన్మార్ మల్లన్న జోస్యం చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తెలకపల్లి, నాగర్‌కర్నూల్, బిజినేపల్లి, తిమ్మాజీపేటలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేష్‌రెడ్డికి మద్దతుగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. అచ్చంపేట వంశీకృష్ణకు, తిమ్మాజీపేట, తెలకపల్లి మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.